కార్యదర్శి వారి కార్యాలయము
గురుకులం
హైదరాబాదు.

## సర్క్యులర్

ఆర్.సి నం. సి1/15850/2012 తేది:15.12.12

విషయము: గురుకులం, హైదరాబాదు-- విద్యార్థుల ఆహార మెను చార్జీల పెంపు -- ఆహారంలో కొత్తమెను అమలుకు తగు సూచనలు జారీ గురించి

నిర్దేశము: G.O.Ms.No. 39, Social Welfare (EDN-2) Dept, dt:.07.12.12.
G.O.Ms.No.40, Social Welfare (EDN-2) Dept, dt: 08.12.12.

పై నిర్దేశములో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము విద్యార్థుల మెస్ ఛార్జీలను ది.09.12.2012 నుండి ఈ క్రింది విధంగా పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

| | |
|---|---|
| 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు | - నెలకు రూ.750/- చొప్పున |
| 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు | - నెలకు రూ.850/- చొప్పున |
| ఇంటర్మీడియట్ విద్యార్థులకు | - నెలకు రూ.1,050/ చొప్పున |

ఈ పెంపుదలకు అనుగుణంగా ది.9.12.2012 నుండి గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయములలో సవరించిన రేట్ల ప్రకారం స్థానిక సంబంధిత అధికారులు సూచించిన మెనూను పాటించడం జరిగింది. ఈ సర్క్యులర్ తో జతచేయబడిన విధంగా మెనూను ఇప్పటి నుండి అన్ని గురుకుల విద్యాలయములలో అమలు చేయవలెను. మెనూ అమలుపరచుటలో క్రింద సూచించిన మార్గదర్శక సూత్రాలను తప్పక పాటించవలెనని అన్ని గురుకుల విద్యాలయముల ప్రిన్సిపాల్స్ / ఒ.ఎస్.డి.లను మరియు డిప్యూటీ వార్డెన్లను ఆదేశించడమైనది.

ఆహారపదార్థాల రేట్లు కూడా పెరిగిన విషయము వాస్తవమే అయినా పాలు, గుడ్లు, ఆకుకూరలు, కూరగాయలు కొనుగోలులో కొంత మెలకువతో వ్యవహరించినట్లయితే ఆహారంలో క్వాలిటీని పెంచవచ్చును.

కొనుగోలులో మెలకువలు అనగా పాలు ఎ.పి. డైరీ వారి నుండి కొనడం, గుడ్లు పేపరు రేటు పై ట్రాన్స్ పోర్టేషన్ కలిపి సరఫరా చేయువారి నుండి కొనడం, ఆకుకూరలు మరియు కూరగాయలు తాజావి అవసరమైనంత మాత్రమే టెండరుదారు నుండి కొనుగోలు చేయుడం అని అర్థము. కొన్ని

చోట్ల అనవసరమైన లేక నిల్వయుండని కూరగాయలు, ఆకు కూరలు అవసరానికి మించిన మోతాదులో కొని చెత్తకుండీలో వేసి టెండరుదారునకు బిల్లులు చెల్లించు వైనము గమనించనైనది. కావున పూర్తి ప్రయోజనము, విద్యార్థులకు నాణ్యమైన ఆహారము అందించే విధంగా గురుకుల విద్యాలయముల ప్రిన్సిపాల్స్ మరియు డిప్యూటీ వార్డెన్లు వ్యవహరించవలసినదిగా కోరనైనది.

**<u>విద్యార్థుల ఆహార సరఫరాలో పాటించవలసిన కొన్ని ముఖ్య అంశాలు</u>**

- ఏరోజు ఏ మేమి పదార్థాలు వండి వడ్డిస్తున్నారో కూరల పేర్లతో సహా మెనుచార్టులో ఉంచాలి.
- మెనూను 3' x 5' చార్టుపైగాని, బోర్డుపై గాని వ్రాసి డైనింగు హాలులో అందరికీ కడపడేలా పెట్టాలి.
- ఫిర్యాదులుసూచనలు ఉత్తరాలద్వారా, ఫోను ద్వారా చెయ్యడానికి. కార్యదర్శి, గురుకులం, డిప్యూటీ సెక్రటరీలు మరియు ప్రాజెక్టు అధికారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారుల ఫోన్ నెంబర్లు మెనూ చార్టులో వ్రాయాలి.
- గురుకుల విద్యాలయాలలో ప్రతిరోజు ప్రతి విద్యార్థికి పాలతో రాగిమాల్టు తప్పనిసరిగా ఇవ్వాలి.
- ప్రతి రోజు కోడిగ్రుడ్డు తప్పనిసరిగా యివ్వాలి అదే విధంగా ఆయా కాలాలలో దొరికే తాజా పండ్లను వారానికి 6 రోజులు ఇవ్వవలెను. ఎ.పి.ఫుడ్స్ వారు సరఫరా చేసే స్వీట్ పారిడ్జ్ అందచేయురోజున (బుధవారం) పాఠశాల విద్యార్థులకు పండు ఇవ్వనవసరం లేదు.
- కళాశాలలో చదివే విద్యార్థులకు వారానికి 7 రోజులు పండ్లు, సాయంత్రం అల్పాహారంతో టీ ని అందచేయవలెను.
- ఉదయం అల్పాహరం (సోమవారం, బుధవారం మరియు శనివారం) మరియు సాయంత్రం అల్పాహరం (ఆదివారం, మంగళవారం మరియు గురువారం) నిర్దేశించబడిన సరుకులు ఆంధ్రప్రదేశ్ ఫుడ్స్ (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుబంధ సంస్థ), హైదరాబాదు వారిచే సరఫరా చేయబడును.
- సాయంత్రం మెనూలో పేర్కొన్న విధంగా స్నాక్స్ ఇవ్వవలెను. బిస్కెట్లు ఇవ్వరాదు.
- ఒకసారి ఇచ్చిన కూరగాయ అదే వారంలో రెండు పర్యాయములకు మించి పునరావృతం కారాదు.
- మద్యాహ్నం రసం మరియు రాత్రిపూట సాంబారు ఇవ్వవలెను.
- మెనూలో ఏరోజు ఏ కూరగాయలు రాసి ఉంటే ఆరోజుకు అవే యివ్వాలి. ఒకవేళ ఆరోజు అవి లభ్యం కానట్లయితే లభ్యమైన కూరగాయలు ఇవ్వవచ్చు. కాని వారం వరకు మళ్లీ అది రిపీట్ కారాదు.

- ఒక పూటకై వండిన వంటకాలు మిగిలినచో ఇంకోపూటకు ఇవ్వరాదు. అందరికీ సరిపడునంతగానే వండాలి. మిగిలిన వ్యర్థ పదార్థములను హాస్టలుకు దూరంగా గొయ్యితీసి అందులో వేసి పూడ్చిపెట్టాలి అంతేకాక హాస్టలు పరిసరాలలో పారపోయరాదు.
- వంటకాలు రుచిగా వండే పద్దతులు తెలిసిన స్టాఫ్ మెంబరు లేక నైపుణ్యం కలిగిన వ్యక్తులతో కుక్స్ కు తగిన సలహా - సూచనలు ఇప్పించాలి.
- ప్రతిరోజు వంటకానికి ఇచ్చే ఆహార వస్తువుల పరిమాణాన్ని రిజిస్టరులో ఒక ఉపాధ్యాయుడు, కనీసం ముగ్గురు విద్యార్థులు, కుక్ సంతకం చేసి డిప్యూటీ వార్డన్ ఇవ్వాలి. ప్రతిరోజు ప్రిన్సిపాల్ రిజిష్టరును తనిఖీ చేసి సంతకం చేయాలి.
- వంటగది, భోజన శాల శుభ్రంగా ఉంచడం, అనగా రోజూ కడగడం, తుడవడం, ఈగలు, బల్లులు, బొద్దింకలు, కప్పలు మొదలగునవి రాకుండా చూడడం వంటశాల సిబ్బంది పూర్తి బాధ్యత.
- అన్నాన్ని, కూరలను వడ్డించడానికి ముందు అరగంట ముందుగా తయారు చేసుకుని ఉంచుకోవాలి. పదార్థాలు వేడిగా వడ్డించాలి.
- సాంబారు, రసం, మజ్జిగ అన్నంలో కలుపుకొనేందుకు సరిపడినంత ఇవ్వాలి. మిగిలిన పదార్థాలకు మెనూలో పరిమాణం సూచించబడింది.
- చాలచోట్ల సా. 6 గంటలకే భోజనాలు పెడుతున్నారు. అలా చేయడం వల్ల సాయంత్రం ఆరు గంటలనుండి ఉదయం 8 గంటలవరకు పిల్లలు ఖాళీ కడుపుతో ఉండవలసి వస్తుంది. అది మంచిది కాదు . అందుకే రాత్రి భోజనం 7 గంటలనుండి 8 గంటల లోపు ఇవ్వాలి.
- ఆహార పదార్థాల తయారీ, వివిధ రకాలైన పౌష్టికాహార వివరాలు, శుభ్రత తదితర అంశాలపై వంట సిబ్బందికి తగు శిక్షణ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొనవలెను.
- గురుకుల ప్రధాన కార్యాలయం నుండి ఇవ్వబడిన మెనూను అమలు పర్చడంలో ఏ విధమైన అలసత్వం పాటించినా ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించబడును. మరియు శాఖాపరమైన చర్యలు తీసుకోబడును.

సం/- కార్యదర్శి
గురుకులం

టు:
రాష్ట్రంలో గల అన్ని గురుకుల పాఠశాలల / కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు.
అన్ని జిల్లాల గిరిజన సంక్షేమ అధికారులకు సమాచారం నిమిత్తం.
రాష్ట్రంలో గల అన్ని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థల ప్రాజెక్టు అధికారులకు / అదనపు జాయింట్ కలెక్టర్లకు (నాన్ ఐ.టి.డి.ఏ జిల్లాలు) తగు సమాచారం నిమిత్త ం